# మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ ల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 14/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శు క్రవారం పురపాలక సంఘ శానిటేషన్ సిబ్బందికి దుస్తు ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పురపాలక సంఘ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చై ర్పర్సన్ మత్తమాల భాగ్యవతి , వార్డు కౌన్సిలర్లు కో–ఆ ప్షన్ సభ్యులు మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్ పాల్గొని తమ చేతుల మీదుగా శానిటేషన్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది చేస్తున్న సేవ లు ఎంతో అభినందనీయమని, ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని తె లిపారు.సిబ్బంది సంక్షేమానికి పురపాలక సంఘం ఎల్ల ప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, ఇన్ చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్ తదితరులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫారం పాండ్ల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసిపట్టండి


- పంటలను కాపాడుకోండి
- మల్లావరం సర్పంచ్ కటిక కిరణ్
- ఫారం పాండ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన
- చేసిన సర్పంచ్



ఖమ్మం జిల్లా/తల్లాడ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

.వ్యవసాయంలో నీటి కొరతను అధిగమించి, వర్షపు నీటిని సమర్థవంతంగావినియోగించుకోవడానికి రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు (నీటికుంటలు ) నిర్మించుకోవాలని మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ సూచించారు.గురువారం తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఫారం పాండ్లు నీటికుంటలకు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ పొలంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు రక్షక నీటిపారుదల అందించవచ్చు. దీనివల్ల పంట దిగుబడులు మెరుగుపడటంతో పాటు ఎండకాలంలో పంట నష్టాన్ని తగ్గించవచ్చు. అలాగే భూగర్భ జలాల మట్టం పెరగడానికి, చేపల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు కూడాఫారం పాండ్లు ఉపయోగపడతాయి.ఈ ఫారం పాండ్ (నీటి కుంటలు) వివిధరకాల పరిమాణలలో 1.15ఐ15ఐ3 మీ 2.20ఐ20ఐ3 మీ3.25ఐ25ఐ3 మీ ఈ నీటి కుంటలు పూర్తి రాయితీ తో నిర్మించుకోవచ్చు.ఫారం పాండ్ నిర్మించుకోవడానికి ఆసక్తి గల రైతులు తమ గ్రామ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో ) లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె సిద్ధిక్ మియా, ఏఈఓ ,ఉప సర్పంచ్ యశోద, మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు,ఎస్టి మండల్ నాయకులు భూక్యాఅంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా:- వర్షాకాలంలో భాగంగా దోమల నివారణకు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాగింగ్ తో గ్రామంలో చేయించారు.

# మందమర్రిలో ఆగస్టు 22న నూతన కోర్టు ప్రారంభం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 14/ అక్షరం న్యూస్ –:

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి--కమ్-- జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 22 న నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టును ప్రారంభించనున్నట్లు ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) జి. రాజగోపాల్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. మందమర్రి పట్టణంలో కోర్టు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయి. కోర్టు ప్రారంభోత్సవానికి న్యాయశాఖ అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారు.

# మండల కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 14/ అక్షరం న్యూస్–:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 23 శాఖల అధికారులు హాజరు అయ్యే విధముగా ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా వాణి ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా వాణి నిర్వహించ బడుతుందని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు.

# మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 14/అక్షరం న్యూస్: లింగంపేట మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల క ళాశాల విద్యార్థులకు శు క్రవారం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ఏకరూప దుస్తులతో పాటు, భోజన ప్లేట్ల ను పంపిణీ చేశారు. ఈ మేరకు కళాశాలలో నిర్వహించి న కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ మధుసూదన్ ఆ ధ్వర్యంలో లింగంపేట గ్రామ సర్పంచ్ గౌడ రవి, ఉప స ర్పంచ్ ప్రసాద్ మైనారిటీ నాయకుడు రఫీక్ తదితరులు పాల్గొని విద్యార్థులకు వస్తువులను అందజేశారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతోచది వి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకొని, తల్లిదం డ్రులతో పాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావా లని అన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలు, వసతు లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేత ర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోరు వేయించిన బండి శ్రీకాంత్

- శ్రీకాంత్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్





కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 14/ అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణం పరిధిలోని 11వ వార్డులో పట్టణానికి రక్షణగా ఉన్నటువంటి శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోరు బావి వేయిస్తున్నటువంటి బండి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి మున్సిపల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ప్రజలకు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో బోరు బావి నీరు మంచిగా పడాలని అలాగే ఆ తల్లి కృపాకటాక్షాలతో పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్స్ పొనగంటి విష్ణు,పొనగంటి రాము,శీలం శ్రీనివాస్,కొలుగూరి సురేష్,తూర్పాటి చందన శంకర్,మంద రాజేష్, పొనగంటి అంజయ్య, శివగంగ బోర్ వెల్స్ తూర్పాటి పోచయ్య,బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# నూతన శ్రీ లక్ష్మీ శ్రీనివాస పూజ జనరల్ స్టోర్స్ ప్రారంభం

- అన్ని రకాల పూజ సామగ్ని అందిస్తామన్న ప్రొపరేటర్ శ్రీనివాస్

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

ఖమ్మం టౌన్ పరిధిలోని ఖానాపురం కొలిపాక ఫంక్షన్ హాల్ లైన్లో నూతన శ్రీ లక్ష్మీ శ్రీనివాస పూజ జనరల్ స్టోర్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు హాజరై ఖానాపురం చుట్టుపక్కల కాలనీలకు దగ్గరలో పూజ సామాగ్రి షాపును ప్రారంభించడం చాలా సంతోషమని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం స్టోర్ యజమానులు శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని రకాల పూజలకు శుభకార్యాలకు, వివాహాలకు, గృహప్రవేశాలకు, శంకుస్థాపనలకు, వ్రతాలకు, పడిపూజలకు పూజ సామాగ్ని సరసమైన ధరలకు అందిస్తామని, రాగి ఇత్తడి నవధాన్యాలు కూడా అందిస్తామని తెలియజేశారు. కావున భక్తులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# హర్ ఘర్ తిరంగా ర్యాలీ విజయవంతం



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 14/అక్షరం:

కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. పార్టీ కోసం ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని, జాతీయ ఐక్యతను ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగింది. పార్టీ నాయకులు అడువల శ్రీధర్, రాయబారపు సురేష్,గణేష్ కార్యకర్తల సమిష్టి కృషితో హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతంగా ముగించుకున్నారు.

# వ్యాపారులకు ఊరట.. యూజర్ చార్జీలు భారీగా తగ్గింపు

- రోజుకు రూ.100 నుంచి రూ.11కి తగ్గింపు - ఏడాదికి రూ.4,800 మాత్రమే - జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం




కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 14 /అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులకు మున్సిపల్ కౌన్సిల్ భారీ ఊరట కల్పించింది. మంగళవారం రోజున మున్సిపాలిటీలో అత్యవసర కౌన్సిల్ సమావేశం కమిషనర్. మల్లికార్జున్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, ఇతర ప్రజా సేవలకు గాను వీధి వ్యాపారుల నుంచి యూజర్ చార్జీల వసూలుపై కౌన్సిల్ ప్రత్యేకంగా సమావేశమై చర్చించింది. తొలుత రోజుకు రూ.100, నెలకు రూ.3,000, ఏడాదికి రూ.36,000 చొప్పున వసూలు చేయాలని ప్రతిపాదన వచ్చింది.అయితే వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది సంయుక్తంగా సమీక్షించారు. వీధి వ్యాపారులపై భారం పడకూడదనే ఉద్దేశంతో చార్జీలను గణనీయంగా తగ్గించాలని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్మన్ తెలిపారు.తాజా నిర్ణయం ప్రకారం రోజుకు కేవలం రూ.11 చొప్పున, ఏడాదికి రూ.4,800 మాత్రమే యూజర్ చార్జీ వసూలు చేయనున్నారు. గత ప్రతిపాదనతో పోలిస్తే దాదాపు 87 శాతం భారం తగ్గినట్లయింది.

## పారదర్శక వసూళ్లు - ప్రతి చెల్లింపుకూ రసీదు

వసూళ్లు పూర్తి పారదర్శకంగా ఉండేందుకు వీధి వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయికి మున్సిపాలిటీ తరపున అధికారిక రసీదు అందజేయనున్నారు. రసీదు లేకుండా ఎలాంటి వసూళ్లు ఉండవని కౌన్సిల్ స్పష్టం చేసింది.

వీధి వ్యాపారులు నిర్ణయించిన చార్జీలను సక్రమంగా చెల్లిస్తూ, తమ వ్యాపార ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి జమ్మికుంట పట్టణ పారిశుద్ధ్యం, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కౌన్సిల్ వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిట్లోకి పాలన

- ములకలపల్లిలో నేడు మండల ప్రజావాణి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /ఆగస్టు 14/ అక్షరం న్యూస్–:

ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.వి. సత్యనారాయణ అన్నారు. సోమవారం (17.8.2026) ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ కార్యక్రమం జరగనుంది.?ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎస్.వి. సత్యనారాయణ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాబట్టి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలపై నేరుగా వినతి పత్రాలు అందజేసి పరిష్కారం పొందాలని తెలిపారు.

# ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బొజ్జపురి వెంకటయ్య




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 14/అక్షరం న్యూస్:-

దేశ స్వాతంత్ర్యోద్యమం తెలంగాణ సాయుధ పోరాట కాలంలో నిజాం జాగీర్దారులు రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన బుజ్జపురం వెంకటయ్య ఒకరు. దేశం కోసం ప్రజల హక్కుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకం. అలిగిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరుల స్ఫూర్తితో వెంకటయ్య సుమారు 12 మంది కార్యకర్తలతో కలిసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అప్పట్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు వివిధ గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేస్తూ స్వాతంత్ర్య భావాలను ప్రజల్లో నింపేందుకు కృషి చేశారు. జాగీర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడంలోనూ కీలక పాత్ర పోషించారు.

## మల్లారం ఘటనలో కాల్పులు..

మల్లారం గ్రామంలో జెండా ఎగురవేసేందుకు వెళ్లిన సమయంలో జాగీర్ గుమస్తాలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. కార్యకర్తలపై దాడికి ప్రయత్నించగా వెనక్కి తగ్గకుండా జెండాను ఎగురవేశారు. దీంతో ప్రత్యర్థులు కాల్పులు జరిపినట్లు వెంకటయ్య తన జ్ఞాపకాల్లో వివరించారు. ఈ కాల్పుల్లో గుజ్జే వీరే అనే వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటన అనంతరం జాగీర్ వ్యవస్థకు చెందిన గుమస్తాలు కుటుంబాలతో సహా గ్రామాన్ని విడిచి వెళ్లిపోయినట్లు ఆయన పేర్కొన్నారు.

## గ్రామ గ్రామాన ఉద్యమానికి శ్రీకారం..

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సత్యాగ్రహ పిలుపుతో కార్యకర్తలు మరింత ఉత్సాహంతో ఉద్యమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టడంతో పాటు ప్రతి గ్రామంలో జెండా ఎగురవేయాలని నిర్ణయించుకున్నారు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు బుర్రకథల ద్వారా ఉద్యమ సందేశాన్ని గ్రామ గ్రామానికీ తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఎల్కతుర్తి, కమలాపూర్ తదితర ప్రాంతాల్లోనూ ఉద్యమ కార్యక్రమాలు చేపట్టారు. కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసేందుకు వెళ్లిన సమయంలో పోలీసులు అడ్డుకున్నారని వెంకటయ్య గుర్తుచేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆదేశించినా కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

## రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం..

ఆ సమయంలో గ్రామాలపై రజాకార్ల దాడులు పెరిగిపోయాయని వెంకటయ్య వివరించారు. మహిళలు, పురుషులపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేవారని తెలిపారు. ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను చూసి తట్టుకోలేక అలిగిరెడ్డి కిషన్‌రెడ్డి, పడాల చంద్రయ్య, గోపాల్పూర్‌కు చెందిన దుద్దిల వెంకటరావు తదితరులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

ఈ క్రమంలో కార్యకర్తలు శిక్షణ పొందేందుకు వెళ్లి ఆయుధాలను సమకూర్చుకున్నారని వెంకటయ్య తెలిపారు. పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాయికల్ పోలీస్‌స్టేషన్‌పై కూడా దాడి చేసిన ఘటనను ఆయన గుర్తుచేసుకున్నారు. బాంబులు విసరడంతో పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారని అనంతరం స్టేషన్‌లోని ఆయుధాలను కార్యకర్తలు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.

## ప్రాణాలను లెక్కచేయకుండా బాంబు కోసం వెళ్లిన వెంకటయ్య...

ఉద్యమ సమయంలో పోలీస్‌స్టేషన్‌పై దాడికి అవసరమైన పేలుడు పదార్థాలను తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంకటయ్య తెలిపారు. ప్రమాదకరమైన ఆ వస్తువును తీసుకురావడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో తానే వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఒక బెస్త కుటుంబం వద్ద ఉన్న ఆ వస్తువును తీసుకుని వస్తుండగా రైలులో పోలీసులు రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని ఆయన తన జ్ఞాపకాల్లో వివరించారు.

అయినా ఉద్యమ లక్ష్యం నుంచి వెనక్కి తగ్గకుండా ముందుకు సాగినట్లు వెంకటయ్య తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రజల విముక్తి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆ రోజుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు.

## నేటి తరానికి స్ఫూర్తి..

బొజ్జపురి వెంకటయ్య జీవితం తెలంగాణ ప్రాంతంలో స్వాతంత్ర్యోద్యమం నిజాం వ్యతిరేక పోరాటం రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాల చరిత్రకు అద్దం పడుతుంది. గ్రామాల్లో జెండాలు ఎగురవేయడం నుంచి సత్యాగ్రహాలు ప్రజా చైతన్య కార్యక్రమాలు, రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం వరకు ఆయన ప్రయాణం సాగింది.

దేశ స్వాతంత్ర్యం కోసం యువకుడిగా పోరాడిన బొజ్జపురి వెంకటయ్య త్యాగాలు సాహసం ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. ఆయన అనుభవాలను పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి





- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశం
- మధిర పట్టణంలో చేపట్టిన యూజీడీ, వైరా చెరువు పై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/ మధిర, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. యూజీడీ పనుల సందర్భంగా రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మధిరలో వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే చెరువు పరివాహక ప్రాంతంలో వరదలు, నీటి ప్రవాహం కారణంగా ఏర్పడే ముప్పును తగ్గించడంతో పాటు ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

పనుల్లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మధిర పట్టణంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన మౌళిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- ఆగస్టు 17 నుంచి మండల ప్రజావాణి..
- ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు.

మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు.

ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో విషాదం గుండెపోటుతో వ్యక్తి మృతి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన మహిళా సంఘం



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 14 అక్షరం న్యూస్

ఓదెల మండలం గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిట్ల కుమార్ (50) నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే కుమార్ గురువారం రాత్రి ఇంట్లో నిద్రించగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య కోమలతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కుమార్ ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయన మృతితో గూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అంత్యక్రియలకు సర్పంచ్ రాము ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున గ్రామైక్య సంఘం సి ఏ చిట్ల రజిత అధ్యక్షురాలు ఆవాలా లావణ్య కార్యదర్శి ఉషక మల్ల సరూప కోశాధికారి రజిత ఆధ్వర్యంలో మృతుడు కుమార్ అంత్యక్రియలకు 5 వేలు మృతుడి భార్యకు అందించారు మృతుడు కుమార్ నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎస్ వి బెంగళూరు బేకరీ నీ ప్రారంభించినతల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి



ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో మండల ప్రజలకు అందుబాటులో ఎస్ ఎల్ వి బెంగళూరు బ్యాకరీని శుక్రవారం తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు( చిన్నబ్బాయి) ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు వాసి ఆర్ రమేష్ తల్లాడలో బేకరీని ప్రారంభించడం అభినందనీయం ఇక్కడ అన్ని రకాల స్వీట్లు కేకులు సరసమైన ధరలకు అందించడం మంచి శుభ పరిణామ ము అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రాజశేఖర్ రెడ్డి. మొక్క సత్యనారాయణ. మిత్రులు బంధువులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారులు సమస్యలపై నిర్భయంగా పిర్యాదు చేయాలి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి ఆగస్టు 14/ అక్షరం న్యూస్ –:
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ. హైమ మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా మందమర్రి లోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించబడింది.షీ టీమ్ సిబ్బంది మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమరవాణా, ట్రాఫిక్ నియమాలు,టి–సేఫ్ యాప్ మరియు షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ,హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లను తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రవణ్, శ్రీలత, ప్రిన్సిపాల్ సునీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తోగూడెంలో హెల్త్ క్యాంప్ పరిశీలన


**•విద్యార్థులకు ఉద్దీపన పుస్తకాల పంపిణీ.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్టు 14/ అక్షరం న్యూస్–:
ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పరిధిలోని తోగూడెంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గొత్తికోయల గుంపును సందర్శించి సమస్యలు తెలుసుకుని, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తోగూడెం--రేగులగుంట పాఠశాలలో పీవో రాహుల్ రూపొందించిన ఉద్దీపన పుస్తకాలు,బి స్కూల్ బ్యాగ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.?గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ కుంజా వినోద్, వార్డు సభ్యురాలు సున్నం మంగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బీఎల్ఏ సురభి రాజేష్, నాయకులు సున్నం నాగేష్, చేకుర్తి రామాచారి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకే 'విద్యా యాత్ర'.

**•ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్టు 14/ అక్షరం న్యూస్:
విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతోనే 'విద్యా యాత్ర – మన ఎమ్మెల్యే .. మన బడి' కార్యక్రమాన్ని చేపట్టినట్లు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం ములకలపల్లి మండలంలోని కమలాపురం గిరిజన సంక్షేమ నివాస పాఠశాలలో 'నేను సైతం చేయూత' కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా యాత్రను నిర్వహించారు.?ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల పెంపునకు రూపొందించిన 'ఉద్దీపనం–3' సంచికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముఖాముఖి మాట్లాడి, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. గిరిజన పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే చూపుతున్న చొరవను ఉపాధ్యాయులు, గ్రామస్థులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏటీడీఓ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పాదకత



**•పెంపునకు కృషి చేయాలి...**
**•జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**•వ్యవసాయ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రాక్టికల్ అవగాహన కల్పించాలి..**
**•పరిశోధన ఫలితాలను రైతులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలి..**
**•మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం జిల్లా/ మధిర ఆగస్టు 14 (అక్షరం న్యూస్)
మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం సేవలు రైతులకు మరింత చేరువ చేసి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి పంటల్లో అధిక దిగుబడులే లక్ష్యంగా పరిశోధనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మధిర పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం వ్యవసాయ పాలిటెక్నిక్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలో కొనసాగుతున్న పరిశోధనలు, ఎల్నినో ప్రభావంకు అనుకూలమైన విత్తనాల సరఫరా, విత్తనోత్పత్తి, పంటల సాగు, మౌళిక వసతులు, సిబ్బంది వివరాలు, వ్యవసాయ పాలిటెక్నిక్‌లో అందిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు.వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు కలెక్టర్‌కు కేంద్రం ఏర్పాటు, ప్రధాన లక్ష్యాలు, ఇప్పటివరకు చేపట్టిన పరిశోధన కార్యకలాపాలు, వివిధ పంటలలో అభివృద్ధి చేసిన సాంకేతికతలు, విత్తనోత్పత్తి తదితర అంశాలను వివరించారు. మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం తర్వాత జొన్న, పప్పుధాన్యాలు, ప్రస్తుతం పెసర, మినుము పంటలపై ప్రధానంగా పరిశోధనలు, విత్తనోత్పత్తి కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు శాస్త్రవేత్తలు కలెక్టర్ కు వివరించారు.

కేంద్రంలో పెసర, మినుము, కంది, జొన్న, వరి తదితర పంటల్లో పరిశోధనలు, నాణ్యమైన బ్రీడర్, ఫౌండేషన్ విత్తనాల ఉత్పత్తి చేపడుతున్నట్లు తెలిపారు.

తర్వాత వ్యవసాయ క్షేత్రంలో 2026--27 సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించి అందుబాటులో ఉన్న విత్తన నిల్వలు, ఉత్పత్తి లక్ష్యాలను పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, పెసర, మినుము పంటల్లో అధిక దిగుబడులు, తెగుళ్లు, పురుగులను తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడం, వరి మాగాణి పరిస్థితుల్లో పప్పుధాన్యాల సాగుపై పరిశోధనలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు.ూ

మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా అభివృద్ధి చేసిన వీ++-385 (మధిర పెసర--01), వీ++-389 (మధిర పెసర--389), వీదీ+-1070 (మధిర మినుము--01), వీదీ+-1080 (మధిర మినుము--1080) వంటి రకాల వివరాలను, పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేస్తున్న కొత్త వంగడాలు, సాగు పద్ధతులు, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే విధానాలు, పంటల ఉత్పాదకత పెంపునకు చేపడుతున్న ప్రయోగాలను రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశోధన ఫలితాలు ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.

నాణ్యమైన విత్తనోత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పప్పుధాన్యాల సాగు విస్తరణకు అనువైన సాంకేతికతలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం మధిర వ్యవసాయ పాలిటెక్నిక్‌ను కలెక్టర్ సందర్శించారు. కళాశాలలో అందిస్తున్న అగ్రికల్చర్ డిప్లొమా కోర్సు, విద్యార్థుల ప్రవేశాలు, బోధనా సిబ్బంది, ప్రాక్టికల్ శిక్షణ, విద్యార్థులకు అందుతున్న ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వ్యవసాయ పాలిటెక్నిక్‌లో విద్యార్థులకు పంటల సాగు, వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ఉద్యానవనం తదితర అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. వ్యవసాయ విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవం కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సూక్ష్మ సేద్యం, విత్తనోత్పత్తి, పంటల సంరక్షణ, మార్కెటింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె. రుక్మిణి దేవి, మధిర తహసీల్దారు రాంబాబు, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహణ

మద్నూర్ / ఆగస్టు 14 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి
బి. ఆర్. ఎస్. పార్టీ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పుట్టిన వేడుకలు కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున జుక్కల్ మండలం డోన్ గావ్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తన యొక్క తల్లి యొక్క ఆశీర్వాదలు తీస్కొని మద్నూర్ మండలం రాష్ట్ర సరిహద్దుకు ఉన్నటువంటి ప్రసిద్ధ?వాలయం మీర్జాపూర్ ఆలయానికి కార్యకర్తలతో బైక్ ర్యాలీ గుండా వెళ్లారు. మీర్జాపూర్ ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించి నేరుగా మద్నూర్ కేంద్రంలోని మైథిలి ఫంక్షన్ హాల్ కు వెళ్లారు. మార్గ మద్యం మద్నూర్ కేంద్రంలో బి. ఆర్. ఎస్. నాయకులు మాజీ ఎమ్మెల్యే కు గజ మాలను క్రెన్ ద్వారా వేసి ఆయనకు మైథిలి ఫంక్టన్ హాల్ వరకు పలు వాహనాలలో బి. ఆర్. ఎస్. నాయకులు పెద్ద ఎత్తున వెళ్లారు. ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కు పుట్టిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన వేడుకలకు నియోజక వర్గం క్రియ శిలా నాయకులు పాల్గొని వేడుకను విజయ వంతం చేశారు. పుట్టిన వేడుకల సందర్భంగా మైథిలి ఫంక్షన్ హాల్ లో ఆరోగ్య శిబిరం, రక్త దాన శిబిరం లో కార్యకర్తలు రక్త దానం చేయడం జరిగింది. అక్కడ వారందరికీ వైద్య బృందం సభ్యులు ప్రాథమిక చికిత్స అందించడం జరిగింది. నాయకులు తండోపా తండోపాలుగా కార్యకర్తలు, అభిమానులు, యువత శాలువాలా పూల మాలతో మాజీ ఎమ్మెల్యే షిండే యొక్క పుట్టిన వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు కల్పించడం తో కార్యకర్తలు అభిమానులు భోజనాలు చేసి వెళ్లడం జరిగింది. మైథిలి ఫంక్షన్ హాల్ ఆవరణం ఒక పెళ్లి పందిరి లాగా ఆహ్లాదకరంగా ఏర్పడటం విశేషం, పుట్టిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే షిండే అభిమానులు గ్రామ గ్రామాల నుండి కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. జుక్కల్ నియోజక వర్గం అన్ని వర్గాల ప్రజల కోసం ఏళ్ళ వేల నేనూ



అందుబాటులో ఉండటం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలకు అండగా వారి యొక్క కష్ట సుఖలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. రెండేళ్ల నిరీక్షణ తరువాత రాష్ట్రంలో మరోసారి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని సభ ముఖంగా కార్యకర్తలకు తెలియజేశారు. నా హయాంలో జుక్కల్ నియోజక వర్గం, గ్రామాలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, రోడ్డు మార్గాలు, వాడ వాడకు సీసీ రోడ్లు, గ్రామ గ్రామాన ప్రకృతి వాలయాలు, విద్య అభివృద్ధి జరిగిన విషయాన్నీ తెలియజేశారు. ముఖ్యంగా బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో రైతన్నలకు మహా రాజులుగా మార్చడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయిలలో బి. ఆర్. ఎస్. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత గత ప్రభుత్వం యొక్క పాలన విధానాన్ని ఇంటింటికి తెలియ జేసీ క్షేత్ర స్థాయి నుండి పునాదులు బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ ( మెనూర్ ), జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాపెదార్ రాజు, మాజీ సర్పంచులు దరస్వర్ సురేష్, కాశినాథ్ పటేల్, విండో సూసైటీ మాజీ చైర్మన్ పాకల్ వార్ విజయ్, ప్రదీప్ పటేల్, సుధాకర్ పటేల్ ( పెద్ద ఎక్లరా ), రౌత్వార్ కృష్ణ పటేల్, హరీష్ షిండే, సుధీర్ వాగ్మారె, అభిజిత్ వాగ్మారె, మరోతి ( అంతపూర్ కర్ ), రాజు పటేల్ ( మాజీ సర్పంచ్ మాధాన్ హిప్పర్గా ), ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రెస్ నోట్ : ఈ వార్తకు మూడు ఫోటోలు పెట్టండి సార్

## గుండ్లపల్లిలో ఇడుపుగాగితం సినిమా యూనిట్ సందడి

ఓదెల పెద్దపల్లి ఆగస్టు 14అక్షరం న్యూస్
ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఇడుపుగాగితం సినిమా షూటింగ్ చేస్తున్నారు దర్శకుడు వంశీ రెడ్డి నిర్మాత బన్నీ వాస్ కెమెరా ఎస్ బాల్రెడ్డి సంగీతం సురేష్ బొబ్బిలి ఆధ్వర్యంలో ఇడుపు కాగితం సినిమా తెరకెక్కిస్తున్నారు ఈ సినిమా తెలుగు ఫోక్ సింగర్ నాగదుర్గ హీరోయిన్ గా ప్రియదర్శి హీరోగా సినిమాను తరికెక్కిస్తున్నారు ఈ సినిమాను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆసక్తిగా వచ్చి తిలకిస్తున్నారు. ఈ సినిమా నెల రోజుల పాటు ఇక్కడే ఉంటుందని సినిమా యూనిట్ తెలిపారు గ్రామంలో



సినిమా షూటింగ్ తో సందడి సందడి మొదలైంది

## ఖర్గేకు జరిగిన అవమానాన్ని సహించేది లేదు.



• జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి రత్నభూషణం డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్టు 14/ అక్షరం న్యూస్ –:

?ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఉద్దేశపూర్వకంగా అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పాలకుర్తి రత్నభూషణం తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఉత్తరాఖండ్‌లోని అల్మోరాలో సభ ముగిసిన అనంతరం, వేదికపై 'శుద్ధీకరణ' పేరిట కొందరు పూజలు చేయడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. దళితుడనే కారణంతోనే ఖర్గేపై ఈ వివక్ష చూపారని, ఇది యావత్ దళిత సమాజంపై జరిగిన దాడి వంటిదని పేర్కొన్నారు.?రాజకీయాల్లో సిద్ధాంతపరమైన విమర్శలు ఉండవచ్చని, కానీ కులం, సామాజిక వర్గం పేరుతో ఒక నాయకుడి ఆత్మగౌరవాన్ని కించపరచడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఖర్గేకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మౌనిక--హరికృష్ణ నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 14( అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మిట్టపల్లి గార్డెన్స్‌లో జరిగిన వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు కుమార్తె మౌనిక--హరికృష్ణల నిశ్చితార్థ వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొని మౌనిక--హరికృష్ణలను ఆశీర్వదించారు. చర్వదించిన వారిలో గంగారావు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 14/అక్షరం న్యూస్:–

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ–సర్వే ద్వారా రైతుల భూములకు సంబంధించిన వివాదాలు విస్తీర్ణ వ్యత్యాసాలు భూ రికార్డుల్లోని లోపాలను గుర్తించి ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని భీమదేవరపల్లి మండల తహసీల్దార్ రాజేష్ తెలిపారు.భీమదేవరపల్లి మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా మండల సర్వేయర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో భూ రీ–సర్వే కొనసాగుతోంది. ఈ సందర్భంగా సర్వేయర్ విజయభాస్కర్ మాట్లాడుతూ.. రీ–సర్వేలో భాగంగా క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి. వాస్తవ విస్తీర్ణం హద్దులు భూ రికార్డుల్లో నమోదైన వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.భూ యజమానులు తమ వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లు, పాత భూ రికార్డులు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలను సర్వే సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. భూముల హద్దులు, విస్తీర్ణాల్లో తేడాలు ఉన్నట్లయితే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి. సంబంధిత రికార్డులతో సరిపోల్చి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.రీ–సర్వే ప్రక్రియలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ భూములకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఖచ్చితమైన రికార్డులను రూపొందించడమే రీ–సర్వే లక్ష్యమని వివరించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామితో జిపిఓ సంపత్, పాటు రైతులు, ప్రజాప్రతినిధులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ రైతుల నుంచి భూములకు సంబంధించిన వివరాలను సేకరించారు.

# అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్ తుమ్మల తిలక్



సమగ్రాభివృద్ధి సంక్షేమమే మంత్రి తుమ్మల ధ్యేయం..

ఖమ్మం జిల్లా/ఖమ్మం టౌన్ ఆగస్టు 14( అక్షరం న్యూస్)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రీటౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి తెలిపారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారన్నారు.

ఖమ్మం నగరం జూబ్లీ క్లబ్ లో ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ నాయకులతో మీడియా సమావేశం శుక్రవారం నాడు జరిగింది. సమావేశంలో పలువురు నేతలతో కలిసి మాట్లాడిన లితిలక్‌లి ఖమ్మం 3 టౌన్ ఏరియా అభివృద్ధిపై సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలను మీడియాకు తెలియజేశారు.

ఖమ్మం నియోజవర్గంలో ఇప్పటివరకు

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లి చెక్కులను 1177 లబ్ధిదారులకు గాను 1,78,36,532 రూపాయలను, అత్యవసర ఆరోగ్య పరిస్థితులలో అందించే ఎల్ ఓసీ లను 213 మందికి గాను 4,71,30,000 రూపాయలను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 2365 మందికి గాను 7,27,90,000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది.

రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఖానాపురం ఊరచెరువు నుంచి ధంసలాపురం చెరువు వరకు 8.5 కి.మీ ట్రంక్ పైప్‌లైన్, ధంసలాపురంలో 44 ఎంఎల్‌డీ

ఎస్ టిపి, పుట్టకోటలో 9.5 ఎంఎల్‌డీ ఎస్ టిపి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసినాదే అని అన్నారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కి రూ.200 కోట్లు మంజూరు, వర్షపు నీరు, మురుగునీరు వేరుగా ప్రవహించే స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు కూడా చేపట్టారని తెలిపారు.

మున్నేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ కోసం రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్, రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు డ్రైనేజ్ నిర్మాణములు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఖమ్మంను ట్రాఫిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

మున్నేరుపై నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఖమ్మం నగరానికి ఐకానిక్‌గా మారుతుందని లితిలక్‌లి చెప్పారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ప్రతిపాదన, విజయవాడ–జగదల్‌పూర్ హైవేలో మార్పులు, పొన్నెకల్–ఇల్లెందు క్రాస్ కు రూ.120 కోట్లు, కోదాడ–ఖమ్మం 32 కి.మీ రోడ్డు, ఖమ్మం–కొరివి 37 కి.మీ రోడ్డు విలీన గ్రామాల్లో సి సి రోడ్లు, డ్రెయిన్ల కోసం ఇప్పటికే రూ.200 కోట్ల పనులు, మరో రూ.150 కోట్లు ప్రతిపాదన ఉందన్నారు. రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ. రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. చారిత్రక ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం, రాత్రి లైటింగ్, పచ్చదనం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ 500 ఎకరాల్లో ఈకో పార్క్‌గా అభివృద్ధి చేశారని చెప్పారు. శిల్పారామం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు.అమృత్ నిధులతో రూ.220 కోట్లు తీసుకొచ్చి తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలం సాగు తాగు నీటి కోసం సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ద్వారా మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టారని తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి తుమ్మల ఇటీవల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారని తిలక్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, జిల్లా కోర్టు నిర్మాణం, ఖమ్మం శివార్లలో ఆలయాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిలక్ తెలిపారు.

ఈ పాత్రికేయ సమావేశంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, త్రీ టౌన్ ప్రాంత తాజా మాజి కార్పొరేటర్లు కొప్పుర సరిత ఉపేందర్,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, దొన్వాన్ సరస్వతి రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీనరసింహారావు, కలిమెల భద్రయ్య, భోజడ్ల సత్యనారాయణ, యాసబోయిన శ్రీశైలం అదేవిధంగా డిసిసి ఖమ్మం నగర కార్యవర్గ సభ్యులు పత్తికొండ శ్రీనివాసులు, గెల్లా కృష్ణవేణి, బాలిని శ్రీనివాస్, దేవర వెంకన్న, ఎస్ కె జాకీర్, గుడ్ల శ్రీనివాసరావు, తోళ్ల కుటుంబరావు మరియు ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 20 వ వార్డ్ లో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు

• లయన్స్ క్లబ్ అఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన హరితహారం.

• డ్రై డే కార్యక్రమాలు..



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

20వ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు, లయన్స్ క్లబ్ అఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం, డ్రై డే కార్యక్రమాలు విజయవంతగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మునిసిపల్ ఛైర్పర్సన్ డాక్టర్.కాపా చంద్రకళ మురళీకృష్ణ హరితహారం లో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో, సిఎస్ ఐ చర్చి దగ్గర మొక్కలు నాటారు . అదేవిధంగా కుట్టు మిషన్ కేంద్రాన్ని కూడా సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భాద్యతగా మొక్కలు నాటాలని , పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. భవిష్యత్తులో కుట్టుమిషన్ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని అలాగే విద్యార్థుల కొరకు గ్రంథాలయాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.హరితహారం, డ్రై డే కి సంబంధించి ఫ్లెక్స్ బోర్డు లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రైసు మిల్లుల రోడ్ లోని వీడి దీపాల సమస్యను, మునిసిపల్ ఛైర్పర్సన్ డా.కాపా చంద్రకళ మురళీకృష్ణ సహాయంతో కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఈ రోజు కొత్త కరెంటు లైన్ వేయించడం జరిగిందని తెలిపారు.ఈరోజు జరిగిన కార్యాక్రమంలో పువ్వాళ్ళ రాము, వంకడోత్ బిక్యా,హుసేన్ ,వెంకటేశ్వర్లు ,రాము ,ఉయ్యూరు రామకృష్ణ,ఉప్పి,తోటకూర శ్రీకాంత్, వెంకన్న,బాల్య,దుర్గయ్య , పండు, జాలా మహాలక్ష్మి,పృథ్విరాజ్,నరసింహారావు,రామకృష్ణ రెడ్డి,రామారావు,నాగరాజు ,పల్లపు కొండలు, నిరోషా, నవీన, కృష్ణ , రమాదేవి,రాజారావు ,బుజ్జి,విలియం తదితరులు పాల్గొన్నారు .వా

## రెండిళ్లలో చోరీ బంగారం, వెండి, నగదు అపహరణ

• మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• ఎస్సై జగదీశ్వర్



చిగురుమామిడి/ఆగస్టు 14, అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో తాళం వేసిన రెండిళ్లలో చోరీ జరిగింది. ఎస్సై తెలిపిన జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారంఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం నుండి 14వ తేదీ ఉదయం మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరీలకు పాల్పడ్డారు.గ్రామానికి చెందిన దేవులపల్లి జ్యోతి (55) ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటిలోని బీరువా లో ఉన్న రూ.50,000 నగదు, తులం బంగారు ఆభరణాలు, రెండు అల్యూమినియం సామాన్లు ఎత్తుకెళ్లారు. మొత్తం నష్టం రూ.81,000 వరకు ఉంటుందని అని తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన శ్రీమూర్తి వెంకటముత్యం ఇంట్లోనూ దొంగలు చొరబడి సుమారు 90 తులాల వెండి వస్తువులతో పాటు రూ.15,000 నగదును దోచుకెళ్లారు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ వరుస చోరీల నేపథ్యంలో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఊళ్లకు వెళ్లేవారు ఇళ్లకు నాణ్యమైన తాళాలు వేసుకోవాలని, విలువైన బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును ఇంట్లో ఉంచకుండా సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలని ఎస్సై సూచించారు.ప్రయాణాల సమయంలో నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాత్రివేళల్లో ఇంటి పరిసరాల్లో వెలుతురు ఉండేలా చూసుకోవాలని, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## పదో వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం వెంటనే మున్సిపాలిటీ కమిషనర్ దృష్టి చాలించాలి

• పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం సుమంత్



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 14/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో డ్రైనేజీ శుభ్రపరచకపోవడంతో చెత్తాచెదారం కాళీ ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగి వార్డులో ఈగలు దోమలు విపరీతంగా ఉన్నాయని వార్డులో పారిశుధ్యం పడకేసిందని పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం సుమత్ అన్నారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ పదో వార్డులో స్థానిక ప్రజాప్రతినిధి మున్సిపాలిటీ సిబ్బంది పారిశుధ్యాన్ని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చెత్తాచెదారం డ్రైనేజీ పరిశుభ్రత లాంటి కార్యక్రమాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశాలు ఉన్నాగాని మున్సిపాలిటీ సిబ్బంది ప్రజాల ఆరోగ్యల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సుమంత్ ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి 10 వార్డులలో ప్రత్యేకమైన పరిశుద్ధ డ్రైవ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609